క్లుప్తంగా

దుప్పట్లు, వస్త్రాలు వితరణ



దుప్పట్లు, వస్త్రాలు, బియ్యంతో బ్యాంక్ అధికారులు

ఖమ్మంగాంధీచౌక్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం రీజినల్ ఆఫీస్ ఉద్యోగులు మంగళవారం అన్నం ఫౌండేషన్‌లోని పేదలకు, అనాథలకు దుప్పట్లు, వస్త్రాలు, బియ్యం తదితరాలను అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రీజినల్ అధికారి మురళి పార్థసారథి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు రాజశేఖరం, వెంకటేశ్వరరావు, చీఫ్ మేనేజర్ సంజయ్, బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

శంకుస్థాపన

తిరుమలాయపాలెం: మండలంలోని జోగులపాడు గ్రామ పంచాయతీలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ మంగళవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి ప్రజలు రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లబెల్లి లింగన్న వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలి

తిరుమలాయపాలెం: కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్‌ను పర్మినెంట్ చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు షేక్ సుభాన్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను కేజీబీవీలో ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నాన్ టీచింగ్ స్టాఫ్ శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నాన్ టీచింగ్ స్టాఫ్‌ను పర్మినెంట్ చేసే వరకూ పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుకన్య, విజయ, భాగ్యలక్ష్మి, సత్తమ్మ, ఉపేందర్, కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన క్రీడా పోటీలు..



మాట్లాడుతున్న రూన్సీ

ఖమ్మంమయూరిసెంటర్: గ్రామీణ క్రీడా పోటీల్లో యువత పాల్గొని జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ, పీవైఎల్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శులు రూన్సీ, రాకేష్, వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు పీడీఎస్‌యూ, పీవైఎల్, పీఓడబ్ల్యూ, అరుణోదయ సంఘాల ఆధ్వర్యంలో గ్రామగ్రామాన క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రీడల్లో గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు చందు, సాయి, గణేష్, మాల్సూర్, రాకేష్, శివ, కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్లను ఆదరించాలి

ఖమ్మంవ్యవసాయం: రైతు బజార్లు వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరమని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ డౌలే లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలోని సమీకృత రైతుబజార్ రెండో వార్షికోత్సవం సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి మాట్లాడారు. అనంతరం రైతులు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు, పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ కె.నాగరాజు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం, రైతుబజార్ ఎస్టేట్ అధికారి పద్మావతి, రైతులు ఎం. వెంకన్న, నాగరాజు, కృష్ణారెడ్డి, మధు, నాగరాజు, వీణ, కృష్ణవేణి, మార్కెటింగ్ శాఖ డీఈ సమాధానం, ఏఈ సుబ్బారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	తెగింపు
వినోద	అలా వైకుంఠపురంలో
సాయిరాం	కింగ్‌డమ్ ఆఫ్ ది డైనోసార్స్, అవతార్2
ఆదిత్య	ఇదే మా కథ
శ్రీనివాస	లవ్ స్టోరీ
సుందర్	ఆట నాదే వేట నాదే

- ఖమ్మంవ్యవసాయం

ఆలయ అభివృద్ధికి శ్రీకారం..

జీళ్లచెరువు వేంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ

- రూ.కోటి వ్యయంతో గుట్టపైకి రహదారి నిర్మాణం
- సొంత నిధులతో చేపట్టిన ఎమ్మెల్యే కందాల దంపతులు
- శరవేగంగా సాగుతున్న పనులు
- తీరనున్న భక్తుల కష్టాలు



గుట్ట పైకి నిర్మిస్తున్న రహదారి



జీళ్లచెరువులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం

కూసుమంచి: జిల్లాలోని జీళ్లచెరువు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రాచుర్యం పొందింది. ఈ ఆలయానికి మండలంతో పాటు ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు చెందిన భక్తులు వస్తుంటారు. భక్తుల కోర్కెలు తీర్చే స్వామివారిగా జీళ్లచెరువు ఆలయాన్ని భక్తులు కొలుస్తున్నారు. ఖమ్మం–సూర్యాపేట రహదారి పక్కన ఉన్న జీళ్లచెరువు ఆలయం భక్తులకు కొంగు బంగారంగా మారింది.

భక్తుల రద్దీ...

జీళ్లచెరువు గుట్టపైన కొలువుదీరిన స్వామివారు స్వయంభు కాగా 1967 నుంచి దేవాదాయ శాఖ అధీనంలోకి తీసుకుని పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. నాటి నుంచి ప్రాచుర్యం పొందిన ఈ ఆలయానికి భక్తులు తరలివచ్చి పూజలు చేస్తుంటారు. పలువురు భక్తులు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ ఆలయాన్ని వివిధ రకాలుగా అభివృద్ధి పరచడంతో నానాటికీ భక్తుల తాకిడి ఎక్కువవుతోంది. ప్రతీ శనివారం వందలాది మంది భక్తులు ఇక్కడకు వస్తుంటారు. స్వామివారి కల్యాణం, వైకుంఠ ఏకాదశి పూజలు లాంటివి ఇక్కడ ప్రత్యేకత.

రహదారి నిర్మాణానికి చేయూత..

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం గుట్టపైన ఉండటంతో ఆలయం వరకు భక్తులు గుట్టపైకి వెళ్లేలా ఇది వరకు సీసీ రోడ్డు ఉండేది. అట్టి రోడ్డు ఇరుకుగా, అనువుగా లేకపోవటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన భక్తుడిగా రూ.కోటి వ్యయంతో ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో గుట్టపైకి రహదారి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

ఆలయానికి కొత్త శోభ..

రెండు లైన్లుగా కొంత బీటీ, మరికొంత సీసీతో ఈ రహదారిని నిర్మిస్తుండటంతో పాటు డివైడర్, సెంట్రల్ లైటింగ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. అలాగే గుట్టపైకి వచ్చే భక్తులకు ఆహ్లాదం కలిగేలా పచ్చని మొక్కలతో గార్డెన్ నిర్మించనున్నారు. దీంతో మరికొద్ది రోజుల్లో ఆలయానికి రహదారి సమస్య తీరి కొత్తశోభ సంతరించుకోనుంది.

రుణపడి ఉంటాం..



జీళ్లచెరువులోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికి మా జీళ్లచెరువు గ్రామస్తులతో పాటు భక్తులు రుణపడి ఉంటారు. రూ.కోటి సొంత డబ్బును ఆలయాభివృద్ధికి ఇచ్చి రహదారి నిర్మించటం గొప్ప విషయం. ఈ రహదారితో భక్తులు కష్టాలు తీరనున్నాయి.

– ఇంటూరి బేబీ శేఖర్, జెడ్పీటీసీ

భక్తులు కూడా సహకరించాలి..



జీళ్ల చెరువు వేంకటేశ్వరస్వామి భక్తులకు కొంగుబంగారం అయ్యాడు. ఏ కోర్కెలు కోరినా స్వామి వారు తీరుస్తారని భక్తుల నమ్మకం. ఎమ్మెల్యే సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి చెందనుంది. ఇంకా అనేక పనులు చేపట్టాల్సి ఉన్నందున ఇతర భక్తులు కూడా తమకు తోచిన సాయం అందించాలి.

– బొడ్డు నరేందర్, ఆలయ చైర్మన్

డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఖమ్మంక్రైం: ఉమ్మడి జిల్లా హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ నగరంలోని ఎక్సైజ్ స్టేషన్–1 కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి మాట్లాడిన అనంతరం డైరీ,క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరీం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ అధికారులు నాగేందర్‌రెడ్డి, జానయ్య, ఏఈఎస్‌లు వేణుగోపాల్‌రెడ్డి, తిరుపతి, కరమ్‌చంద్, ఎస్‌ఓ సత్యనారయణ, ఎక్సైజ్ సీఐల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, సెక్రటరీ రాజు, ఎస్సైల అసోసియేషన్ నాయకులు ప్రసాద్, మురళి, రాష్ట్ర అసోసియేషన్ నాయకులు రాజిరెడ్డి, నాగరాజు, కృష్ణమూర్తిలతో పాటు వీరబాబు, మారేశ్వరరావు, సిబ్బంది రషీద్ తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన మంగాపురం విద్యార్థులు

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం తండాకు చెందిన విద్యార్థులు కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపారు. గత నెలలో గోవాలో జరిగిన అండర్–19 కబడ్డీ పోటీలకు తండా నుంచి ఇంటర్ విద్యార్థులు భూక్యా నవీన్, గణేష్, సాకేత్, భార్గవ్, ఉదయ్, నవనీత్ కుమార్, గోపి, జానకీరాం హాజరయ్యారు. వీరు అక్కడ ప్రతిభ చూపడంతో నేపాల్‌లో జరిగిన ఇండో – నేపాల్ ఇంటర్నేషనల్ సిరీస్‌కు ఎంపిక చేశారు. నేపాల్‌లో ఇటీవల జరిగిన పోటీల్లోనూ రెండో స్థానం దక్కించుకోగా యూత్ గేమ్ కౌన్సిల్ ఇండియా కార్యదర్శి అమర్ చేతుల మీదుగా మంగళవారం ట్రోఫీ అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గిరిజన పెద్దలు స్వీట్లు పంపిణీ చేయగా, విద్యార్థులకు సహకరించిన సర్పంచ్ సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ స్థాయి పోటీల్లో అవార్డు



బహుమతి అందుకుంటున్న మోహినుద్దీన్

తిరుమలాయపాలెం: ఆదివాసీల జీవన శైలిపై ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ వర్క్‌షాప్‌లో మండలంలోని జింకలగూడెంకు చెందిన షేక్ మోహినుద్దీన్ ప్రథమ బహుమతి సాధించాడు. గతంలోనూ ఆయన అనేక బహుమతులు గెలుచుకోగా, ఫొటోగ్రాఫర్లు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

వినతుల వెల్లువ..

అదనపు కలెక్టర్‌కు..



ఖమ్మం సహకారనగర్: అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు సరఫరా చేసే బియ్యంలో కిలో తగ్గింపు చేశారని యథావిధిగా ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగళవారం అదనపు కలెక్టర్ మధుసూదన్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో ఒక్కో లబ్ధిదారుడికి 6 కేజీల చొప్పున బియ్యం ఇస్తుండగా ఈ నెల నుంచి 5 కిలోలు ఇస్తామనటం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు మెరుగు సత్యనారాయణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయంలో..

పదో తరగతి ప్రశ్నాపత్రంలో 30శాతం వరకు చాయిస్ ప్రశ్నలు పెంచాలని, పరీక్షలను రోజు విడిచి రోజు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డీఈఓ కార్యాలయం అధికారులకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, సమీర, అక్షయ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో..



ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ అధికారితో సీపీఐ నాయకులు

ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ చార్జీల పెంపును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఐ ప్రతినిధుల బృందం ఖమ్మం విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్ అధికారి బాబూరావుకు వినతి పత్రం సమర్పించారు. ఆరు నెలల క్రితం విద్యుత్ చార్జీలు పెంచిన ప్రభుత్వం, ప్రస్తుతం ఏసీడీ పేరిట చార్జీలను, డిపాజిట్లను వసూలు చేస్తూ ప్రజలపై భారాన్ని మోపుతుందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వివిధ పేర్లతో విద్యుత్ చార్జీలను వసూలు చేయడం సరికాదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం, ప్రతినిధులు యానాలి సాంబశివారెడ్డి, నూనె శశిధర్, ఎస్‌కె సైదా, చాన, నిజాంపేట యాకూబ్, జాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

గందరగోళంగా గ్రంథాలయం..!

- సమయపాలన పాటించని అధికారి
- ఆరుబయటే పాఠకుల చదువు
- పోటీ పరీక్షల అభ్యర్థులు.. వెనుదిరిగి వెళ్తున్న వైనం



ఆరుబయట పేపర్లు చదువుతున్న పాఠకులు

నేలకొండపల్లి: ఒక పక్క పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు.. అవసరమైన పుస్తకాల కోసం గ్రంథాలయం చుట్టూ తిరుగుతున్నారు. కానీ ఇక్కడి అధికారి మాత్రం నాకేమీ అవసరం అన్నట్లుగా సమయపాలన పాటించటం లేదు. దీంతో పాఠకులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఇది ఎక్కడో కాదండి.. నేలకొండపల్లి మండల కేంద్రంలోని దుస్థితి. వివరాల్లోకి వెళితే.. ఇక్కడ అందుబాటులో ఉన్న గ్రంథాలయం 11 గంటలు వరకు తెరుచుకోవడం సాధ్యం కాదు. అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో గ్రంథాలయ అధికారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పోటీ పరీక్షలకు కోసం కుస్తీ పడుతున్న అభ్యర్థులు గ్రంథాలయం వద్దకు వస్తే తలుపులు వేసి ఉండడంతో వెనుదిరుగుతన్నారు. ఇక పేపర్లు చదివే వారు ఆరుబయటే చదివి వెళ్తున్నారు.

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు..

గ్రంథాలయంలో అందుబాటులో లేకుండా పాఠకులకు ఇబ్బంది కలిగిస్తున్న అధికారిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పోరాటాల ఐక్యవేదిక సీఐటీయూ



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రా శ్రీకాంత్

ఖమ్మంమయూరిసెంటర్: కార్మిక హక్కుల పరిరక్షణ కోసమే కాక కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాలు నిర్వహించే సంఘం సీఐటీయూ అని రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్ర శ్రీకాంత్ పేర్కొన్నారు. సీఐటీయూ అఖిలభారత మహాసభలు ఈనెల 18 నుంచి బెంగళూరులో జరగనున్న నేపథ్యాన మంగళవారం గాంధీచౌక్ సెంటర్‌లో కిరాణా హమాలీ సంఘం జెండాను జిల్లా సహాయ కార్యదర్శి బండారు యాకయ్య ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణపై చర్చించనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎర్ర మల్లికార్జున్, బుగ్గా శ్రీశైలం, డి.సాయిలు, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న కేవీ కృష్ణారావు

ఖమ్మం మామిళ్లగూడెం: దళిత న్యాయవాద దంపతులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కోర్టు ఎదుట రిలే దీక్షలకు ఆయనతో పాటు పలు కుల సంఘాల నాయకులు సంఘీభావం తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. న్యాయవాద కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంతేటి వీరబద్రం, భద్రూనాయక్, ఆప్ జిల్లా నాయకులు తిరుమలరావు, రెహమాన్, ప్రభాకర్, నజీమా, సుధాకర్, శ్రీనివాస్, ఉపేంద్ర నాయక్ పాల్గొన్నారు.

పలువురి పరామర్శలు..

కార్యకర్త కుటుంబానికి మాజీ కేంద్ర మంత్రి..

రఘునాథపాలెం: మండలంలోని బద్యాతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బానోత్ బాలు ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి మంగళవారం పరామర్శించారు. బద్యాతండాలో బాలు ఇంటికి వెళ్లిన ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, నాయకులు రామసహాయం మాధవరెడ్డి, బానోత్ లాల్‌సింగ్ నాయక్, రామకృష్ణ, రామ్మూర్తి నాయక్, యడవల్లి కృష్ణ, పగడాలు మంజుల పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు వైఎస్సార్‌టీపీ..

కూసుమంచి: మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన పలువురి కుటుంబాలను మంగళవారం వైఎస్ షర్మిల పీఏ రవీందర్‌రెడ్డి, వైఎస్సార్‌టీపీ నాయకులు పరామర్శించి ఆర్థిక సాయమందించారు. కూసుమంచికి చెందిన కంచర్ల విజయకుమారి, గట్టుసింగారం గ్రామానికి చెందిన నెల్లూరి సీతరామయ్య, ఉడతలగూడెం గ్రామానికి చెందిన గొల్ల వెంకయ్య మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి మృతులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల అధ్యక్షుడు వైవీడీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణోత్ ఉపేందర్, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు వడిత్య నాగేష్, బోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై దాడి హేయం

ఖమ్మం సహకారనగర్: నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మల్లిఖార్జున్‌పై మతోన్మాదులు దాడి చేయడం హేయమైన చర్య అని టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని జెడ్పీ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, ఎస్.విజయ్, నాయకులు సంధ్యారాణి, వెంగళరావు, ఉమాదేవి, యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

హాసినీ–రామచంద్ర సాహితీ సంస్థ ఆవిర్భావం

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం వేదికగా ప్రముఖ కవయిత్రి తోట సుభాషిణి కుమార్తె హాసినీ, తండ్రి రామచంద్ర స్మారక చిహ్నంగా (హెచ్‌ఆర్‌సీ లిటరరీ ఆర్గనైజేషన్) ఏర్పాటు చేసిన హాసినీ–రామచంద్ర సాహితీ సంస్థ ఆవిర్భావ కార్యక్రమం మంగళవారం నగరంలోని గట్టయ్య సెంటర్‌లో ఉన్న టిండర్ రూట్స్ పాఠశాలలో సాహితీవేత్తలు నిర్వహించారు. ప్రముఖ కవి, రచయిత మువ్వా శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు సుభాషిణి మాట్లాడుతూ.. ఈ సంస్థ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో సాహిత్య కార్యక్రమాలను నిర్వహించి వర్తమాన కవులు, రచయితలకు అవార్డులను అందించి ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, రచయితలు ఆనందాచారి, రవి మారుత్, ప్రసేన్, అట్లూరి వెంకటరమణ, వురిమళ్ల సునంద, కన్నెగంటి వెంకటయ్య, కె.రమేష్, ఇబ్రహీం, నిర్గుణ్, జయశ్రీ, రాధ, నామా పురుషోత్తం, కపిల రాంకుమార్, శ్రీనివాస్, బ్రహ్మం, ఐలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

‘శ్రీచైతన్య’ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: మధుమేహ దినోత్సవం సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మధుమేహ విద్య అవగాహన దాతృత్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీచైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ చూపిన ఆరుగురి విజేతలకు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ప్రిన్సిపాల్ శర్మ, నాగప్రవీణ్, వైస్ ప్రిన్సిపాళ్లు రామకృష్ణారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంబరంగా ముగ్గుల పోటీలు



ఖమ్మంసహకారనగర్: రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో పర్యవేక్షిస్తున్న రెజొనెన్స్ డైరెక్టర్ నీలిమ

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యాలయాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెదతండాలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, వరంగల్ క్రాస్‌రోడ్డు, ఖమ్మం నగరంలోని వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– ఖమ్మంరూరల్/ఖమ్మం సహకారనగర్

ఒకటో తేదీనే వేతనాలివ్వాలి



ధర్నాచౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు



నేలకొండపల్లిలో పెన్షనర్ల ధర్నా

ఖమ్మం సహకారనగర్: ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఒకటవ తేదీనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఈఏ), ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నాచౌక్‌లో వేర్వేరుగా ధర్నా, నిరసన కార్యక్రమాలను చేపట్టారు.

టీఈఏ ఆధ్వర్యంలో..

టీఈఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెదబోయిన నాగరాజు, బెజ్జంకి ప్రభాకరాచారిలు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 10వ తేదీ వచ్చినా ఇప్పటి వరకు వేతనాలు రాలేదన్నారు. దీని వల్ల ఇంటి అద్దెలు, ఈఎంఐలు, స్కూల్ ఫీజులు తదితర వాటికి బిల్లులు చెల్లించేందుకు జీతాలు లేకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వంతక్షణమే వేతనాలు ఇవ్వాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ మదన్‌గోపాల్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రమేష్, శ్వేత, నాగమణి, ప్రవీణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో..

పెన్షనర్లకు 1వ తేదీనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తొలుత ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లిఖార్జున్, గోపీచంద్, మాధవరావు, మధు, శివన్నారాయణ, రవికుమార్, స్వామి పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో..

నేలకొండపల్లి: పెన్షనర్ల డిమాండ్లను తీర్చాలని కోరుతూ మంగళవారం ఎస్‌టీఓ, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు మాట్లాడుతూ.. 11వ పీఆర్‌సీ పెండింగ్ జీవోలను వెంటనే విడుదల చేయాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను రూ.5 లక్షలకు చెల్లించాలని, హెల్త్‌కార్డులు అన్ని ఆస్పత్రుల్లో అనుమతించాలని కోరారు. జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ సిటిజన్లకు బస్సు, రైలు చార్జీలలో రాయితీలు కల్పించాలని పేర్కొన్నారు. కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, వల్లంచెట్ల భాస్కర్‌రావు, యం.దుర్గారావు, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం: జిల్లాలో ఇంత వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాలు జమ చేయకపోవడం దారుణమని ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు వెంటనే విడుదల చేయాలని పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం తిరుమలాయపాలెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శనం, ప్రభాకర్ జిల్లా నాయకులు చంద్రమోహన్, హుస్సేన్, సతీష్, భిక్షం, మూర్తి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.